క్లుప్తంగా

నేడు ఉచిత పశు వైద్యశిబిరం

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో నేడు(సోమవారం) ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి మైథిలీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య శిబిరంలో కాడెట్లు, గేదెలు, దూడలకు గాలికుంటు ఇంజక్షన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కావున పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మహాముత్తారం: ఆరోగ్యం బాగలేక ఆర్థిక ఇబ్బందుల వలన జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వజినేపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వజినేపల్లి గ్రామానికి చెందిన అనపర్తి శ్రీనివాస్(38) అనారోగ్యం భారిన పడటంతో చికిత్స కోసం అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యాయి. అప్పుల బాధ పెరగడంతో మనస్థాపనికి గురై ఈ నెల29న గడ్డి మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

పనులు చేపట్టిన కార్మికులు



ఎస్ఎస్ తాడ్వాయి : గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె వదిలి వరద ముంపు గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల బాట పట్టారు. గత ఐదు రోజుల క్రితం కురిసిన వర్షాలకు జంపన్నవాగు వరదకు మేడారం జలమయం కావడంతో చెత్త, చెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. దీంతో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టే పనులతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులు మేడారం పరిసర ప్రాంతాల్లో సేవలను పూనుకున్నారు. వరద ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనే ఉద్దేశ్యంతో సమ్మెను వదిలి సేవలందించేందుకు ముందుకు వచ్చామని కార్మికులు తెలిపారు.

పారిశుద్ధ్య పనులు



ఏటూరునాగారం: మండలంలోని దొడ్ల, కొండాయి గ్రామాల్లో ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను స్థానిక పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా చేపట్టారు. బ్లీచింగ్, తాగునీటి క్లోరినేషన్ పనులు చేపట్టారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వెంకటాపురం(ఎం): మండలంలోని బుర్గుపేటలో ఆదివారం ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించినట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి 92 మందికి వైద్య పరీక్షలు చేసి రక్తనమూనాలు సేకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలకు గురైన వారు 24 గంటల్లోగా తగ్గకపోతే స్థానిక వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్య చికిత్సలు తీసుకోవాలన్నారు. డాక్టర్ అనిత, డాక్టర్ చందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, స్టాఫ్‌నర్స్ జ్యోతి, కృష్ణ, ఏఎన్ఎంలు శోభారాణి, కవిత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ధ్వంసమైన రహదారి

ఏటూరునాగారం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, వాగులు ఉప్పొంగి రోడ్లపై నుంచి ప్రవహించడంతో ఏటూరునాగారం–తుపాకులగూడెం ప్రధాన రహదారి రొయ్యూర్ వద్ద కోతకు గురైంది. ఏటూరునాగారం నుంచి తుపాకులగూడెం వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మొత్తంలో సగభాగం కోతకు గురికావడం వల్ల వాహనాలు బోల్తా పడే అవకాశాలున్నాయి. వెంటనే ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మోరంచపల్లి గ్రామస్తులకు చేయూత



టేకుమట్ల: ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సరుకులు అందిస్తున్న వెలిశాల గ్రామస్తులు



భూపాలపల్లి రూరల్: దుప్పట్లు పంపిణీ చేస్తున్న సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: మోరంచపల్లి బాధిత గ్రామ ప్రజలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం సాయంత్రం మోరంచ గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ 25 కిలోల బియ్యంతో పాటు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ.. మోరంచపల్లి గ్రామ బాధితులకు దాతల సహకారం మరువలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా మోరంచపల్లి గ్రామ ప్రజలను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూపాలపల్లి 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం..

మొరంచపల్లి గ్రామ ప్రజలకు అండగా ఉంటామని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్‌గౌడ్ అన్నారు. గౌడ సంఘాల నాయకులుతో కలిసి ఆదివారం 12 కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీపతి సదానందం, శ్రీపతి చంద్రమౌళి, తిరుపతి చిన్న సదానందం, లక్ష్మణ్, అశోక్, సదానందం, సాంబయ్య, మురళి, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

టేకుమట్ల: మోరంచపల్లి గ్రామస్తులకు ఆదివారం జనసేనా జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదల్లో గ్రామం మొత్తం చిక్కుకుని నలుగురు ప్రాణాలను సైతం కోల్పోయిన సంఘటన బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చారీ, మహిపాల్‌రెడ్డి, ప్రవీన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

వెలిశాల గ్రామస్తుల ఆధ్వర్యంలో..

సర్వస్వం కోల్పోయిన మొరంచపల్లి వరద బాధితులకు సహకారం అందించాలనే లక్ష్యంతో వెలిశాల సర్పంచ్ చింతలపెల్లి స్వామిరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రతీ ఇంటికి తిరుగుతూ విరాళాలు సేకరించారు. నిత్యావసర సరుకులైన వంట నూనె, బియ్యం, పప్పులు, వంటి వాటితో పాటు, బట్టలు, నగదును సైతం సేకరించారు. అనంతరం మోరంచపల్లి గ్రామానికి చేరుకుని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలకు సరుకులను అందించారు. విరాళాలు సేకరించిన వారిలో పంచాయతీ కార్యదర్శి సాంబశివుడు, అందె కుమార్, బోయిని తిరుపతి, పెండెం సాంభయ్య, చెక్క రమేష్, పోతుగంటి సంపత్, ఎండీ అక్రమ్, పోశాల రమేష్, నరెడ్ల చందు, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని ఎల్లారెడ్డి పల్లె సర్పంచ్, పాలకవర్గం, గ్రామ ప్రజలందరు కలిపి మొరంచపల్లి వరద బాధితులకు ఐదు క్వింటాళ్ల బియ్యం వంట సామగ్రి పప్పు ఉప్పు చింతపండు నూనె నిత్యావసర సరుకులు అందజేశారు. సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి వార్డ్ మెంబర్లు మూడెత్తుల రాజు, నిమ్మల భద్రయ్య, లడే రాజేశ్వరరావు, కలపెల్లి సాంబయ్య, వనపర్తి మొండయ్య తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: ఆర్థిక సాయం అందిస్తున్న గౌడ సంఘం నాయకులు



మొగుళ్లపల్లి: వస్తువులు అందజేస్తున్న సర్పంచ్



టేకుమట్ల: సరుకులు అందిస్తున్న ఆకుల శ్రీకాంత్

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



మహాముత్తారం: నిరసన తెలుపుతున్న సిబ్బంది



చిట్యాలలో..

మహాముత్తారం: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. తమ సమస్యలు పరిష్కరించాలని అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించి వంటా వార్పు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జీపీ కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు మ్యాదరి రాజేందర్, జిల్లెల కుమార్ మాట్లాడుతూ.. గ్రామాలలో ఎక్కడి చేత్త అక్కడే ఉంటు దుర్వాసన వస్తుందని వాపోయారు.

నేడు చలో కలెక్టరేట్

గ్రామ పంచాయతీల సంఘం రాష్ట్ర, జిల్లా (జాక్) ఇచ్చిన పిలుపు మేరకు నేడు(సోమవారం) కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేయన్నుట్లు మండల అధ్యక్షుడు రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని జీపీల సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది యుగేందర్, సతీష్, రాజయ్య, సదయ్య, మొగిలి, సమ్మక్క, సారక్క, రాకేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం కల్పించొద్దు



పలిమెల: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల: అనుమానితులకు ఆశ్రయం కల్పించొద్దని ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం మండలంలోని అప్పాజీపేటలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై అరుణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. మావోయిస్టు వారోత్సవాలు ఉన్నందున గ్రామాల్లో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కొత్త వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించకూడదన్నారు. గ్రామస్తులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



కాటారం: తనిఖీలు చేస్తున్న ఎస్సై అభినవ్, సిబ్బంది

కాటారం: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆదివారం ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రం మీదుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను ప్రశ్నించి వివరాలు అడిగి నమోదు చేసుకొని వదిలేశారు. ఈ తనిఖీల్లో ఎస్సైతో పాటు సివిల్, సీఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం



అంకుషాపూర్‌లో దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: వరద ముంపుతో నష్టపోయిన బాధితులు అధైర్యపడకుండా ఉండాలని.. ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. అంకుషాపూర్, ఇస్సిపేట, బంగ్లాపల్లి, గుడిపహాడ్, వేములపల్లి,ముల్కలపల్లి, కోర్కిశాల గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు. వరద బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించి ఎంత నష్టం జరిగిందని, ముంపునకు గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదలతో దెబ్బతిన్న బాధితులకు ప్రభుత్వ అందిస్తున్న నిత్యావసర సరుకులను అందిస్తున్నట్లు తెలిపారు. అస్తవ్యస్తంగా మారిన రోడ్లను, తెగిన చెరువులు, కూలిన బ్రిడ్జిలను, ఒరిగిన చెట్లను, నీటిలో మునిగిన ఇళ్లను పరిశీలించారు. అధికారులు నష్టాలను అంచనా వేసి, నివేదికలు తయారు చేయాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. జిల్లాలో జరిగిన వర్ష ప్రభావ పరిస్థితి, జరిగిన నష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఎంపీపీ సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ సదయ్య, పీఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అన్నారెడ్డి పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో వైద్య సేవలు



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

ఏటూరునాగారం: మండలంలోని దొడ్ల, మల్యాల, కొండాయి గ్రామాల్లోని ముంపు ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడానికి మండలంలోని రొయ్యూర్, కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది ఆదివారం ఏటూరునాగారం నుంచి జంపన్నవాగు దాటి బోటులో లోతట్టు గ్రామాలకు తరలివెళ్లారు. వరదల్లో చిక్కుకొని గాయపడిన పలువురికి వైద్య చికిత్స అందించారు. గర్భిణులు, చిన్నారులు, మహిళలు, వృద్ధులకు వైద్యులు సుమలత అభినవ్, మౌనిక, గిరి, అన్విషా, ప్రణీత, సుచరిత పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా కల్పించారు. ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని కౌన్సెలింగ్ చేశారు. గ్రామంలో కలియతిరిగి బ్లీచింగ్, క్లోరినేషన్ చేయించారు. 2022లో రిక్రూట్ అయిన పల్లెదవాఖాన మెడికల్ ఆఫీసర్లు ముంపునకు గురైన దొడ్ల, మల్యాల, కొండాయి గ్రామాల్లోని పలువురికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది భాస్కర్, పుణ్యవతి, ఆదిలక్ష్మి, ఓంప్రకాష్, సమ్మక్క, ధనలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

తగ్గిన గోదావరి వరద

వెంకటాపురం(కె): మండలంలో గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. దీంతో మండల పరిధిలోని బోదాపురం, కుక్కతోగు వాగు, బల్లకట్టు వాగు వద్ద రోడ్ల పైకి వచ్చిన వరద నీరు తగ్గిపోయింది. ఆదివారం రోడ్లపై వరదనీరు లేక పోవడంతో రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఆదివారం ఉదయం మండల అధికారులు మండలంలోని గోదావరి వరద పరిస్థితులను పరిశీలించారు. పరిశీలించిన వారిలో మండల ప్రత్యేక అధికారి అరవిందరెడ్డి, తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు ఉన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి తగ్గుముఖం పట్టింది. వారం రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి తగ్గిపోయి శాంతించింది. శనివారం సాయంత్రం నాటికి కూడా రెండవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించిన గోదావరి ఆదివారం సాయంత్రం నాటికి పూర్తిగా తగ్గిపోయి 14.600 మీటర్లతో ప్రవహిస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు లేనందున, గోదావరి వరదను దిగువకు వదలడంతో ప్రవాహం కూడా పూర్తిగా తగ్గిపోయింది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు వరద ముప్పు నుంచి ప్రస్తుతం కోలుకొని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న రవీందర్, తదితరులు

చిట్యాల: మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లె గ్రామానికి చెందిన వరద బాధితులకు పెరుక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ తిరిగి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెరుక సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు సూరం రవీందర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలో ఉన్న ప్రతి ఇళ్లు పూర్తిగా వర్షపు నీటితో మునిగిపోయిందని తెలిపారు. దీంతో ఇంట్లో ఉన్న వస్తువులు తడిసిపోవడంతో దిక్కు తోచని స్థితిలో బాధితులు ఉన్నారని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఇళ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. జిల్లా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి శ్రీనివాస్, గోళ్ల సతీష్, రామినేని రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కానుగంటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శ్రీరామ్ నగేష్, మండల ప్రధాన కార్యదర్శి అచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ సిబ్బందితో సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న గౌతమ్

చిట్యాల: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మూడు మండలాలకు చెందిన (చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి) సెర్ప్ సిబ్బంది, ఎఫ్‌పీసీ (ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ) డైరెక్టర్లతో సెర్ప్ సీఈఓ గౌతమ్ పోర్ట్ ఆదివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఫ్‌పీసీ సంబంధించిన డైరెక్టర్లతో మాట్లాడుతూ.. గతంలో చేపట్టిన మక్కల కొనుగోలు సెంటర్లలో చేసిన విధానాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏలాంటి వ్యాపారాలు చేస్తున్నారని, ప్రణాళికలు ఎలా ఉండబోతున్నాయని తెలుసుకున్నారు. రైతులకు సంబంధించిన ఫర్టిలైజర్, ఎరువులు, పురుగు మందులు లాంటి షాపులు పెట్టుకుని వ్యాపారం చేయాలని సూచించారు. అలాగే మండల సమాఖ్య ద్వారా వ్యవసాయ పరికరాలను రైతులకు డ్రమ్ సీడర్స్, పవర్ వీడర్స్‌ను రోజు వారిగా కిరాయికి ఇస్తూ ఆధాయం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పురుషోత్తం, అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, అన్ని విభాగాల డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, ఎఫ్‌పీసీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ములుగు రూరల్: పరామర్శిస్తున్న గోవింద్‌నాయక్



వెంకటాపురం(ఎం)లో..

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బద్దం లింగారెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఆదివారం పార్వతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంనాయక్, ఎల్లారెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, సోమయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.

ఇంచర్లలో..

మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన సానవేని పెద్ద ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ పరామర్శించారు. ఆదివారం ఓదెలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే జంగాలపల్లికి చెందిన శ్రీపాద హైమావతి ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులకు చేయూతనందించారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేటలో ఇటీవల కొండా మొగిలి మృతి చెందగా ఆదివారం సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లి సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మృతుని కుటుంబానికి చేయూతనందించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ. 2 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

కల్యాణ కట్ట షెడ్డు ధ్వంసం



ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జంపన్న వాగు వరదకు వాగు రోడ్డు పక్కన నిర్మించిన కల్యాణకట్ట షెడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తుల తలనీలాలు సమర్పించేందుకు రూ. 20 లక్షలతో షెడ్డును నిర్మించారు. వాగు వరదకు షెడ్డు ధ్వంసమై నేలకూలింది. అంతేకాకుండా జంపన్నవాగు రోడ్డు పక్కన ఉన్న కల్యాణకట్ట షెడ్లన్నీ కూడా వరదకు దెబ్బతిన్నాయి.

ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి



దెబ్బతిన్న రోడ్డు ను పరిశీలిస్తున్న సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి: వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని అంకుషాపూర్, కొర్కిశాల, బంగ్లాపల్లి గ్రామాల్లో వరద ముంపు కాలనీలల్లో ఇంటింటికీ తిరిగాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా ప్రభుత్వం రూ.50వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వమే నూతన గృహాలు నిర్మించాలని తెలిపారు. భారీ వర్షాలతో గ్రామాలల్లో దెబ్బతిన్న రహదారులను ప్రభుత్వం మరమ్మతులు చేసి, రాకపోకలను పునరుద్ధరించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పడిదల ప్రకాష్‌రావు, పోల్నేని లింగరావు, ఆకుతోట కుమారస్వామి, నడిగొటి రాము, తక్కళ్లపెల్లి రాజు, రఫీ పాల్గొన్నారు.